
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 23 నవంబర్ 2023





'సజ్జల'ను కలిసిన ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ప్రయివేటు పాఠశాలల గుర్తింపు పెంపునకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. కాంట్రాక్ట్ లెక్చరర్లకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న వారికి 2015 పిఆర్‌సి ప్రకారం జీతాలు పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటన్నింటికి త్వరగా అన్నిటికీ పరిష్కారం చూపుతామని సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి హామీనిచ్చారు.



సజ్జలను కలిసిన ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

ఇదేం మోసం సారూ..!

-రేషన్‌లో ప్లాస్టిక్ బియ్యం
-పేద ప్రజలకు అనారోగ్య సమస్యలు
-చోద్యం చేస్తున్న అధికారులు

పేద ప్రజలకు ఆహార రక్షణ కల్పిస్తూ పౌరసరఫరా శాఖ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది. ఎక్కువ మంది పేదలు రేషన్ బియ్యం తిని జీవనం గడుపుతున్నారు. కరోనా సమయం నుంచి ఉచితంగా రేషన్ పంపిణీ చేస్తున్నారు. దీనిని చూసుకొని అదను పడుతోన్న సమయంలో సివిల్ సప్లయిస్ ద్వారా రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేస్తున్న వ్యక్తులు నీచమైన పనులు చేస్తున్నారు. పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారు. అచ్చం బియ్యంలా కనిపించే వీటిని తిని పేదలకు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. బియ్యం పరిశీలించి, పంపిణీ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తేలుతున్నారనే విమర్శలు వస్తున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద ప్రజల అన్నార్తి కూడా కొందరు కన్నం వేస్తున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా తయారైన వ్యక్తులు అది, ఇది తేడా లేకుండా మోసం చేస్తూ నకిలీ తయారు చేస్తున్నారు. ఇప్పటికే హోటళ్లు ,ఇతర చోట్ల కల్తీని, ప్రజలలో పెట్టి సరఫరా చేస్తున్నారు. అప్పుడప్పుడు అధికారుల దాడుల్లో బయటపడుతున్నాయి. రాజకీయ నేతల జోక్యంతో షరా మామూలుగానే మిగిలిపోతు న్నాయి. తాజాగా కొందరు వ్యక్తులు మరీ నీచానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెలా ఒక్కో వ్యక్తికి ఐదు కేజీలు బియ్యం సరఫరా చేస్తున్నారు. రోజు వారీ కూలీ చేసుకు జీవించే వ్యక్తుల కుటుంబాలు రోజు బియ్యం వండుకొని తింటున్నారు. మధ్యతరగతి, సాధారణ ప్రజలు ఇడ్లీ, దోసె వంటి వంటి అల్పాహారాలు చేసుకుంటున్నారు. గతంలో కేజీ ఒక్క రూపాయికి సరఫరా చేస్తుండగా, కరోనా తరవాత ఉచిత రేషన్ అందిస్తున్నారు కొందరికి ఒక్క రూపాయి వసూళ్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1896 రేషన్ షాపులున్నాయి. అన్నపూర్ణ, అంతోదయ, తెల్లరేషన్ కార్డులకు బి య్యం సరఫరా చేస్తున్నారు. అన్నపూర్ణ కార్డులు 774 వరకు ఉన్నాయి. అంతోదయ 68 వేల, తెల్లరేషన్‌కార్డులు 8.26 లక్షల వరకు ఉన్నాయి. ప్రతి నెలా సుమారు 13 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ షాపులకు సరఫరాచేస్తున్నారు. ఇవే కాకుండా హాస్టల్ విద్యార్థులకు ఇవే బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదలు, పేద విద్యార్థులు రేషన్ బియ్యాన్ని తింటున్నారు.



ప్లాస్టిక్ బియ్యం

ఇదేం మోసం సారూ..!

పేద ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని తింటున్నారు. హాస్టల్ విద్యార్థులకు ఇవే ఆధారం. మధ్య తరగతి ప్రజలు అల్పాహారం కోసం ఉపయోగిస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకున్న మహిళలు ఇటీవల సుందరయ్య కాలనీ, పడారుపల్లి, భక్తవత్సలనగర్‌తోపాటు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో బియ్యాన్ని కడిగారు. వెంటనే బియ్యం నీళ్లలో తేలడం చూశారు. ఇదేమిటో తెలియక, కడిగే కొద్ది బియ్యం, నీళ్ల మీద తేలియాడడం చూసి ఆశ్చర్యపోయారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని, ఇదేదో కొత్తగా ఉందని ఇంట్లో వాళ్ల చూపించారు. విషయం తెలుసుకొని ఆశ్చర్యపోయారు. అవన్నీ ప్లాస్టిక్ బియ్యంగా గుర్తించారు. బాగ కడిగి, బియ్యంలో రాళ్లలాగా ప్లాస్టిక్ బియ్యం వేరివేసుకుం టున్నారు. రోజు ఉదయం కూలీ పనులకు వెళ్లే మహిళలు ఇవేవీ గుర్తించకుండా అన్నం వండి పనులు వెళ్లి తినేస్తున్నారు. హాస్టల్ విద్యార్థులకు ఇవే బియ్యం వండి వడ్డిస్తున్నారు. ప్లాస్టిక్ బియ్యం తీసుకుంటే ఆరోగ్య పరిస్థితి దయ నీయంగా తయారవుతోంది. అధికారులు నిత్యం పరిశీలించాల్సి ఉంటుంది. అలాంటి వేవి చేకుండా పంపిణీకి అనుమతి ఇవ్వడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధి .కారులు చొరవ తీసుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతోన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు. లేదంటే పేద ప్రజలు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

ఉపాధ్యాయులకు నోటీసులు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు డివిజన్‌లో నలుగురు ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఛార్జి మెమో జారీ చేసినట్లు కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18న రాష్ట్ర పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలల తనిఖీలో భాగంగా గుడ్లూరు మండలం నర్సాపురం ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతుల విద్యార్థుల చేత వర్క్ బుక్స్ పూర్తి చేయించనందువల్ల ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు, సదరు పాఠశాలను తనిఖీ చేసి వర్క్ బుక్స్ పరిశీలించని కారణంగా చినలాటరపి హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి. లక్ష్మికి ఛార్జ్ మెమో ఇచ్చినట్లు తెలిపారు. మొగిలిచర్ల హైస్కూల్ లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె. రమేష్ 6 తరగతి విద్యార్థుల చేత నోట్ బుక్స్ రాయించనందుకు గానూ, లింగసముద్రం మండలం గంగపాలెం ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థుల చేత వర్క్ బుక్స్ పూర్తి చేయించనందు వల్ల పి. లక్ష్మయ్య అను ఉపాధ్యాయునికి ఛార్జ్ మెమో జారీ చేసినట్లు ఆయన తెలిపారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న కంచర్ల విజయ శ్రీనివాస్

'ప్రకాశం'లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు సెకండ్ ఇయర్ బిటెక్ ఈసిఇ విద్యార్థులకు జరిగిన పిసిబి డిజైన్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం ఈ బుధవారం జరిగింది. విశిష్ఠ సంస్థ డైరక్టర్ సాందీప్ మాట్లాడుతూ ప్రకాశం ఈసీఈ విద్యార్థులు వర్క్ షాపు లో చూపిన అంకితభావం తనను ఎంతగానో ఆకట్టు కున్నాయన్నారు. తాము నేర్చుకున్న పరిజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపొందించి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఇందులో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తగిన సహకారాన్ని అందిస్తామన్నారు. సెకండ్ ఇయర్ స్థాయిలోనే తమ విద్యార్థులు రూపొందించిన పిసిబి ప్రాజెక్ట్ లు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న వర్క్ షాప్స్, సెమినార్స్, మినీ ప్రాజెక్ట్స్ ఒక వరం అన్నారు. విశిష్ఠ సంస్థ ట్రైనర్స్ జి.యల్.వి శాస్త్రి, యన్. అనంత్, జి. విష్ణు తో పాటు ఈసీఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వికె రావు, అసోసియేట్ ప్రొఫెసర్లు రామకోటేశ్వరరావు, మస్తాన్ వలి పాల్గొన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

-వర్షాలపై అధికారులతో మంత్రి 'కాకాణి' సమీక్ష
-ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశం



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : రానున్న రోజుల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా అధి కారులను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి ఆదేశం చారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వర్షాల నేపథ్యంలో ముఖ్య శాఖల అధికారులతో మంత్రి కాకాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ ఈ సీజన్‌లో జిల్లాలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఈనెల 24,25 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న చెరువు కట్టలు, కాలువ కట్టల విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కల్వర్టుల బందో బస్త ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులును ఆదేశించారు. వలంటీర్ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని అందుకనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన వసతులతో కూడిన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఏ ఎస్ పి హిమవతి, డిఆర్ఓ లవన్న, వ్యవసాయ శాఖ జెడి సత్యవతి, అడిషనల్ డి యం హెచ్ ఓ ఖాదర్ వలి, నెల్లూరు, కావలి ఆర్‌డిఒలు మలోల, శీనా నాయక్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని కొండ సముద్రం సచివాలయంలో "మా నమ్మకం నువ్వే జగనన్న " 'ఎపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని సర్పంచ్ లు మన్నం వెంగమ్మ, వింజం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, మండలవైసీపీ అధ్యక్షులు పరిటాల వీరాస్వామి, మన్నం వెంకట రమేష్ జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. "సంక్షేమ పథకం బోర్డు "ను ఆవిష్కరించారు. అనంతరం వైసీపీ నాయకులు సచివాలయం నుంచి కొండసముద్రం బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు.అక్కడ సంక్షేమపథకాల బుక్ లెట్‌లను ప్రజలకు పంచారు. ఈఓపీఆర్డీ సుమంత్, పంచాయతీ కార్యదర్శులు కుమార్,రవికుమార్, సచివాలయం సిబ్బంది, వైసిపి సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు,నాయకులు గురిజాల క్రిష్టయ్య, అనుమోలు వెంకటస్వామి, కుంబాల క్రాంతి కుమార్,కొల్లి వెంకటనరసింహం, సైయద్ సాలేహా,సైయద్ అక్బర్,ఖాదర్ మొహిద్దీన్, నలమోతు హరిబాబు,మన్నం వేణు, వలేటి వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల వెంకటసుబ్బయ్య, ఘట్టమనేని శ్రీని వాసులు పాల్గొన్నారు.



వైసిపి జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో బుధవారం ఒక దాత సహాయంతో పేదల కోసం కందుకూరు ఊరిబయట నివాసం ఉండే వద్ధులను గుర్తించి వారికి చీరలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదలకు సాయం అందించాలని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ పేర్కొన్నారు. ప్రెసి డెంట్ సాజిద్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్‌పఠాన్, షంషఉద్దీన్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు సిడిపిఓకి బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్‌కె రహమతునిస, ఉపాధ్యక్షులు ఏ అనురాధ, ప్రాజెక్టు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఎ గౌస్ ఆధ్వర్యంలో డిసెంబరు 8న రాష్ట్రవ్యాప్తంగా జరిగే అంగన్‌వాడీ సమ్మె సందర్భంగా కందుకూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీలు కూడా సమ్మెలోకి దిగుతున్నాని కందుకూరు అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓకి తెలిపారు. ప్రధానమైన డిమాండ్లు- అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతుందన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు ఎస్సీ కాలనీకి చెందిన కసుకుర్తి తిరుపతి, బల్లికూర వెంకట రావు కుటుంబ సభ్యులు టిడిపిని వీడి బుధవారం వైసిపిలో చేరారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరి సిఫార్సు లేకుండా నేరుగా ఏ పని ఉన్న చేయిం చుకోవచ్చని వారికి సూచిం చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతు న్నారన్నారు. వైసిపి నాయ కులు చీమల వెంకట రాజా, దగ్గుమాటి కోటయ్య ఉన్నారు.





మాలకొండయ్యను పరామర్శిస్తున్న కోటపాటి జనార్ధన్‌రావు

మాలకొండయ్యకు 'కోటపాటి' పరామర్శ

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో నివాసముంటున్న సిపిఐ జిల్లా నాయకులు పి మాలకొండయ్యను టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి జనార్ధన్‌రావు బుధవారం పరామర్శించారు. ఇటీవల ఓ ప్రమాదంలో మాలకొండయ్య చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేయించుకుని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న పోకూరు మాలకొండయ్యను పరామర్శించిన కోటపాటి ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలు సుకున్నారు. మాలకొండయ్య త్వరగా కోలుకోవాలని జనార్ధనరావు ఆకాంక్షించారు. నాదెళ్ల శ్రీనివాసరావు, మద్రిపూడి మహేంద్ర, నాగినేని శివరావు, పొడపాటి సాంబయ్య, మాధవ ఉన్నారు.

అన్నదానం

పొదలకూరు : పట్టణంలోని శివాలయం ఆవరణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్పస్వామి సేవా సమాజం వారి ఆధ్వర్యంలో అయ్యప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఉభయకర్తలుగా కోటపాటి.కష్ణమ నాయుడు రత్నమ్మ దంపతులు వారి కుమారుడు వినోద్ చౌదరి వ్యవహరించారు. తొలుత మధ్యాహ్నం అన్నదానం చేశారు.

'పిఎంపి'ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలందిస్తూ, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూన్న 'పిఎంపిల' సేవలు ప్రశంసనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గతంలో పిఎంపి అసోసియేషన్) జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నగరంలోని సాధన వైద్యశాల , పివిఆర్ హాస్పిటల్స్, శ్రీవత్స చెస్ట్ అండ్ చిల్డ్రన్ క్లీనిక్, శ్రీ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్స్ వారి సౌజన్యంతో ఈ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో బి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పిఎంపి అసోసియేషన్ గా ఉన్న సంస్థ నేడు కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గా రూపాంతరం చెందినదన్నారు. ప్రజా సేవలో ఎటువంటి మార్పు లేదన్నారు. గ్రామాలు, అడవులు, కొండ ప్రాంతాల్లో కూడా సేవలందిస్తున్న ఘనత ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కే దక్కుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాథమికవైద్యం చేసి అనంతరం అత్యవసర చికిత్స కోసం పట్టణాలకు, ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతారన్నారు. అనంతరం ఆర్థోపెడిక్ వైద్యులు డా.పి. అశ్విన్ కుమార్, లాప్రోస్కోపిక్ సర్జన్ డా.పి. చైతన్య కుమార్ రెడ్డి, గైనకాలజిస్ట్ డా.పి. వినీల రెడ్డి, చెస్ట్ వైద్యులు డాక్టర్ కె. కళ్యాణి, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కె.చిరంజీవి మాట్లాడుతూ గ్రామాల్లో అనారోగ్యంతో బాదపడుతున్న వారికి ఆ ప్రాంతంలోని పిఎంపిలు ప్రాథమిక చికిత్సలు అందజేసి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వంపిస్తారన్నారు. విహెచ్‌నిలల్లో వైద్యసేవలందించి అనంతరం క్లిష్టతరమైన, కష్టతరమైనటువంటి కేసులను ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు గాని, నగరంలోని కార్పొరేట్ వైద్యశాలకు గాని పంపించడం కీలక భూమికను పోషిస్తారన్నారు. అటువంటి కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్లకు అత్యవసర పరిస్థితులల్లో ఎటువంటి వైద్యసేవలందించి ప్రజల ప్రాణాలను కాపాడాలా అన్న అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ గతంలో పిఎంపి అసోసియేషన్ గా ఉన్న సంఘాన్ని ప్రభుత్వ చట్టాల ప్రకారం కమ్యూనిటీ పారా మెడిక్స్ గా మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి బి టి రాజు, సహాయ కార్యదర్శి కే. జనార్ధన్, పీ.హెచ్.పి జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహా దారు రమాదేవి, వేణుగోపాల్, సత్తార్, శ్రీనివాసులు, శేషయ్య, వీరయ్య, రామదాసు, ప్రసాద్‌తోపాటు జిల్లాలోని 250 మంది సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పిఎంపిలు

యువకుడిని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు : తల్లిదండ్రులు మందలించడంతో క్షణికావాశానికి గురై అర్ధరాత్రి సమయంలో తాను ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిపోయిన యువకుడిని నిముషాల వ్యవధిలో గుర్తించి ఆ యువకుడిని ప్రాణాలతో తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించిన ఉదంతం నగరంలో చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత వేదాయపాళెం ప్రాంతానికి చెందిన యువకుడిని తల్లిదండ్రులు మందలించారు. క్షణికమైన ఆవేశానికి గురై తాను రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయాడు. కన్నబిడ్డ ఆత్మహత్య చేసుకుంటానంటూ వెళ్లడంతో దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్‌పి వెంటనే స్పందించి పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయాలంటూ కంట్రోల్ రూం సిబ్బందిని సూచించారు. కంట్రోల్ రూం సిబ్బంది వెంటనే ఎన్ఆర్ఓ, నైట్ బీట్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ డిఎస్‌పి, సౌత్ ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో తనిఖీ ప్రారంభించారు.గస్తీ తిరుగుతున్న సిబ్బంది, టోల్ ప్లాజాల వద్ద ఉన్న హైవే మొబైల్ సిబ్బంది అప్రమత్తం చేశారు. పోలీసు సిబ్బంది పరస్పర సహకారం, సమన్వయంతో సాంకేతికతను ఆధారంగా చేసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయిన యువకుడి ఆచూకీ నగర శివారు ప్రాంతంలోని ఒక కళాశాల ప్రాంతంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ సిఐ వేమారెడ్డి ఆ యువకుడిని వెంటబెట్టుకొని తల్లిదండ్రులను పిలిపిం చారు. ఆ యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.

సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అర్బన్ పరిధిలోని తూర్పు వడ్డి పాలెం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన సంక్షోభ సమయంలో కూడా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయిలో ఉన్న వర్గాల ప్రజలు వద్దకు సంపూర్ణంగా చేరాలనే ఆశయం తోనే జగనన్న సంక్షేమం అభివద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జనార్ధన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడారు. అనంతరం తూర్పు వడ్డి పాలెం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షుడు షేక్ రఫీ ఆవిష్కరణ చేశారు.కష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి కొండయ్య, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్, యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి , నియోజకవర్గ మీడియా ప్రతినిధి దాసరి మాల్యాద్రి సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, దాసరి బాలాజీ,తన్నీరు రమేష్ అడ్మిన్ సెక్రటరీ వంశీ వైయస్సార్ సిపి నేతలు శింగరాజు పవన్ కుమార్ ఉన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


రుణాలు ఇప్పించండి..!

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని బ్యాంకులను సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ సంప్రదించారు. ప్రస్తుత రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పొగాకు, శనగ, మిరప పంటలు సాగు చేయుటకు సిద్ధమవుతున్నారని,కౌలు చేయు రైతులకు (సిసిఅర్‌సి కార్డులు)కౌలు కార్డులు ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను కోరారు. కందుకూరు మండలంలో మొత్తం 963 కౌలు రైతులకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో కౌలు కార్డులు మంజూరు చేశారని మండల వ్యవసాయాధికారి వి రాము తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు పొలాలు ఆరిన తర్వాత శనగ విత్తనాలను ట్రైకోడర్మా విరిడి 10గ్రాముల పొడి ఒక కేజి విత్తనానికి కలిపి ఆరబెట్టుకొని విత్తుకోవాలని సూచించారు. లేదంటే కార్బన్ డైజిమ్ 2.5గ్రాములు లేదా విట వాక్స్ పవర్ 1.5గ్రాములు లేదా టబూకొనజోల్ 1.5గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విట్టుకోవటం ద్వారా వేరు కుళ్ళు తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు.



పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలం లోనివివిధ పాఠశాలలను డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యాభ్యాసం గురించి ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధి .కారులు పి.వి వి ప్రసాద్ రావు, రమణయ్య ప్రధా నోపాధ్యాయులు పి శ్రీని వాసులు, కోటేశ్వరరావు, బి సుబ్బారావు, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.





వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకునికి పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు చేతికి శస్త్ర చికిత్స జరిగింది.కందుకూరు వాసవినగర్‌లోని స్వగృహంలో ఉంటున్నారు. విషయం తెలుసుకున్న ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ , టిడిపి నాయకులు కోటపాటి జనార్ధన్ రావు బుధవారం పరామర్శించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు ఎం శ్రీనివాస్,కొత్తూరు సుధాకర్, కోట కిషోర్,పొడపాటి సాంబయ్య, నాదేళ్ల శ్రీనివాసరావు, మద్రిపూడి మహేంద్ర, నాగినేని శివరావు, కస్తూరి, నవ్వులూరి మాధవ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలం తెటు దగ్గర జాతి రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడ్లూరు మండలం పాజెర్ల గ్రామానికి చెందిన కుంచాల కొండయ్య (63) మృతి చెందడంతో ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాములు బుధవారం తెలిపారు. కావలి నుంచి సింగరాయకొండ వైపు వెళుతున్న కారు మోచర్ల నుంచి గుడ్లూరు మండలం పాజెర్ల గ్రామానికి చెందిన మాల కొండయ్యను ద్విచక్ర వాహనంపై వస్తుండగా కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

వెల్ఫేర్ అసిస్టెంట్లతో డిఇఒ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్‌ఎస్ గంగా భవాని సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రత్యేక స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మండల సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, బడి బయటి పిల్లలు, సిఆర్ యాప్, పాఠశాల వసతులు తదితర విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 నుండి 18 సంవత్సరాల ప్రతిఒక్కరూ జియోలో నమోదై ఉండాలని, బ్లాక్ టిక్‌లో ఉండే వారు గ్రీన్ టిక్ వచ్చే విధంగా చూడాలని ప్రతి పాఠశాలను సందర్శించి పాఠశాల వసతులు సరిగా ఉన్నవా లేవా అని సిఆర్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. బడి బయట పిల్లలు బడిఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. అనంతరం వెంగళరావునగర్ గండిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వారికి వంద 100శాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-మర్రిపాడు : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధ, గురువారాల్లో జెడ్‌పిహెచ్ స్కూల్, కెజిబివి విద్యాలయంలో గ్రంథాలయాధికారి గంగాధరాయం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విజేతలను అభినందిస్తూ పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయ పుస్తకాలను చదవడం ద్వారా జ్ఞానం పొందవచ్చన్నారు. విద్యార్థులు తీరిక సమయాన్ని గ్రంథాలయ సందర్శనకి కేటాయించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయులు గ్రంథాలయాలను వినియోగించుకుని ప్రఖ్యాతి చెందారన్నారు. కెజిబివి విద్యాలయ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవిని గ్రంథాలయ శాఖ తరఫున ఘనంగా సత్కరించారు. వారోత్సవాల నిర్వహణకు సహకరించిన పాఠశాల యాజమాన్యాలకు విద్యార్థులకు జిల్లా గ్రంథాలయశాఖ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



ప్రజాశక్తి-కోవూరు : ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు కూడా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆ పథకాలు అందేలా అన్ని శాఖలు కృషి చేయాల్సిన అవసరం ఉందని యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ వివేక్ బంగారురాజు అన్నారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీలో జిల్లా వివిధ శాఖల అధికారులకు వికసిత భారత్ సంకల్ప భారత్ యాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచాలన్నారు. డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు ఈ వికసిత భారత్ సంకల్ప భారత్ యాత్ర జరుగుతుందని, ప్రతి గ్రామ పంచాయతీలో ఒక వాహనం వస్తుందన్నారు. ఆ వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాల ద్వారా అభివృద్ధి పథంలో ఉన్న వారిని గుర్తించి మేరీ కహానీ మేరీ జబానీ కార్యక్రమం ద్వారా వారి విజయగాథలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పోషణ్ అభియాన్, భేటీబచావో... భేటీ బచావో పథకాలపై యూడా అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని ఈ యాత్ర కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఎన్‌ఆర్‌ఎల్ఎం ద్వారా బ్యాంక్ లింకేజ్ కార్యక్రమంలో అందించేలా వెలుగు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఒక ప్రజాశిక్షణాంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారులు రహీమ్. వై. చెంచు లక్ష్మమ్మ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఏపీఎం స్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, డాక్టర్ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో బాల్య వివాహాల నివారణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా సమిష్టి కృషి అవసరమని బాలల సంరక్షణ అధికారి సురేష్ అన్నారు. కోవూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన అనేక ఇబ్బందులు వస్తాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు బాల్య వివాహాలు చేసుకుంటే ఏ విధమైన నష్టాలు వస్తాయో వారికి పూర్తి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహం చేయడం వలన గర్భవతి అయిన తరువాత పుట్టే బిడ్డకు అవలక్షణాలు, కాన్పు కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. చట్టప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. ఈ విషయమై పూర్తిస్థాయిలో ఐసిడిఎస్ కార్యకర్తలు అవగాహన చేసుకుని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో పూర్తిస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కోవూరు మండల పరిధిలో 11 బాల్య వివాహాలు జరగకుండా, ఆ విషయం కూడా జిల్లా అధికారుల దృష్టికి వెళ్లిందన్నారు. ఇటువంటి పరిస్థితి మరలా జరగకుండా. ఐసిడిఎస్ వైద్య ఆరోగ్య సిబ్బంది వలంటీర్లు వారి వారి పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా కార్యక్రమంలో చైతన్యజ్యోతి డైరెక్టర్ శ్రీనివాసరావు, సిడిపిఓ జ్యోతి, ఐసిడిఎస్ అరుణ పలువురుకు అవగాహన కల్పించారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని కరటంపాడు గ్రామంలో బుధవారం ఏటిఎం మోడల్ పద్ధతిలో రైతులు నిరంతర ఆదాయం పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ సాంకేతిక సమన్వయకర్త రవిచంద్ర ప్రసాద్, ఎన్ఎఫ్‌ఏ చంద్ర పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిపాటి నీటి వనరి కలిగిన 20సెంట్ల పొలంలో నాలుగుగదుల వెడల్పుతో ఒక అడుగు లోతుతో బెడ్లు తయారు చేసుకొని 20రకాల పంటలు వేసుకొని 20రోజుల నుంచి ప్రతిరోజూ నిరంతర ఆదాయం తీసుకోవచ్చన్నారు. అనంతపురం జిల్లా కేంద్రం నుంచి విచ్చేసిన సురేంద్రరెడ్డి (ఎపిసిఎన్ఎఫ్) కరటంపాడు గ్రామంలో చెట్ల నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బీజామృతాలతో సుద్ధిచేసే ఏటిఎం మోడల్‌లో పంటలు వేశారు. కార్యక్రమంలో సుబ్బారాయుడు, కాశీ వీరనారాయణ, పద్మ, శ్రీనివాసులు, ప్రసాద్, దొరసానమ్మ, ఎల్‌టిల ఐబిసిఆర్‌పిలు పాల్గొన్నారు.



రాజ్యాంగ విలువలు కాపాడాలి

ప్రజాశక్తి-కావలి : రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో మార్పు చేర్పులు చేసే సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది తమవిధులను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సంపూర్ణ సహకారం అందించి రాజ్యాంగ విలువలను కాపాడాలని సామాజిక కార్యకర్త విజ్ఞాన ప్రధానోపాధ్యాయుని చాణక్య శరద్ ప్రకటనలో కోరారు. గుర్తించబడని రెండు, మూడవ కేటర్ నేతలు రెండుచోట్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నా, పట్టించుకోకా రెండుచోట్ల ఒకచోటుదానికి నిర్ణయకుల గ్రంథనీయమన్నారు. గుర్తింపబడిన వ్యక్తిలో రాజ్యాంగ ప్రమాదం ప్రవర్తిస్తే, ఇక సామాన్య ఓటర్ల సంగతి చెప్పనక్కరలేదని తెలిపారు. ఆరోజు, మున్సిపల్ కమిషనర్ ఓటర్ల జాబితాను పునపరిశీలించి, రెండుచోట్ల ఓటర్ల జాబితాలో పేర్లున్న వ్యక్తుల ఏ రాజకీయ పార్టీ ప్రముఖ నేతైనా సరే వారి పేర్లను తక్షణమే తొలగించి, రాజ్యాంగ విలువలను కాపాడటం తమవిధుల్లో ప్రధానమని గుర్తించుకోవాలన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయగిరిలోని టిటిడి కల్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూల్ ప్రకటించి ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉదయగిరిలో



బాధితుడి నుంచి అర్జీని స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, సుమారు 130 అర్జీలను ప్రజలు అందజేశారని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ మీడియాకు తెలియజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించిన ఇళ్ల స్థలాలు, అసైన్డ్‌మెంట్ భూములు, హైవే నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోయిన వారు పరిహారం పెంచాలని రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని అర్జీలు అందినట్లు తెలిపారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఉదయగిరి ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఇ.ఆర్.ఒ.లు, సూపర్‌వైజర్స్‌తో ఎస్ఎస్ఆర్‌పై కలెక్టర్ ఎం.హరినారాయణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మధులత, జిల్లా అధికారులు జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, పిడి హౌసింగ్, పిడి డ్వామా వెంకటరావు, నాగరాజు, నుడా విసి బాపిరెడ్డి, డిటిసి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, ఎపిఎం ఐఐపి పిడి శ్రీనివాసులు, ఉద్యాన శాఖ అధికారి ఎం వి సుబ్బారెడ్డి, డిఎంహెచ్ఒ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఇఒ గంగాభవాని, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పశు సంవర్ధక శాఖ అధికారి మహేశ్వరుడు, మత్స్యశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్ఎటి బిసి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్అండ్‌బి, ఆర్డబ్ల్యూఎస్ విద్యుత్ శాఖ ఎస్ఇలు, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

సోమశిల నీటిని పొదుపు చేయండి

ప్రజాశక్తి-కావలి : సోమశిల ప్రాజెక్ట్ నుండి డెల్టా ప్రాంతాలకు ప్రస్తుతం విడుదలను ఆపి, తుపాను సందర్భంగా వస్తున్న వరద నీటిని సోమశిల ప్రాజెక్ట్‌లో పొదుపు చేయాలని సోమశిల ఎస్ఇకి, మాజీ సోమశిల ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కండ్లగుంట.మధుబాబు నాయుడు బుధవారం ఒక విన్నప లేఖను రాశారు. జిల్లాలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు పడుచున్నవి, కాబట్టి కొద్దిరోజుల పాటు ప్రాజెక్ట్ నీరు విడుదల ఆపి, నీటిని పొదుపు చేయడం మంచిద న్నారు. జిల్లాలో కొంతప్రాంతానికి 2లక్షలు ఎకరాలకు మాత్రమే నీటి కేటాయింపులు చేశారన్నారు. మిగిలిన కావలి కాలువ, ఉత్తర కాలువ, కనుపూరు కాలువ, దక్షిణ కాలువలకు నీటి కేటాయింపులు చేయలేదని గుర్తు చేశారు. రాయలసీమ జిల్లాల్లో పడిన వర్షాలు, పెన్నాపై ప్రాంతం నుంచి వచ్చే నీరు, మనం నీటి వాడకం పొదుపుతో ఇంకొక 20 టిఎంసిల నీరు వస్తే, అన్ని కాలువలకు నీరు ఇవ్వొచ్చన్నారు. జిల్లా రైతాంగం అందరికీ పంటలు పండుతాయన్నారు. కావున నీటిని వృథా కానీయ కుండా చూడలన్నారు. గతంలో అనుభవం ఉన్న ఇంజినీర్లు, రైతు నాయకుల సూచనలు తీసుకోవాల్సిందిగా ఆయన అధికారులకు సూచించారు.

ఉదయగిరి జిల్లా కోసం కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి



వెనుకబడిన మెట్ట ప్రాంతాల ప్రజల ఆవశ్యకతను జిల్లా కలెక్టర్‌ను వివరించి ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఉదయగిరి జిల్లా సాధన గురించి ఇక్కడి ప్రజలు పడే కష్టాలు వలసలు, మంచినీరు, సాగునీరు లేని పరిస్థితులను సరైన రవాణా విద్య, వైద్య సౌకర్యాలు లేక ఎంతోమంది దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకోలేక చనిపోయే పరిస్థితులను గురించి వివరించారు. ఈ విషయాలను వివరించి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదయగిరి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను గురించి తెలియజేయాలని కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్, కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, కుమ్మిత మాలకొండ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురవయ్య, నల్లిపోగు ప్రసాద్, జెవివి నాయకులు విజ్ఞాపన పత్రాలను చేశారు. ముఖ్యంగా ఉదయగిరిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండి డయాలసిస్ సౌకర్యం లేక ఎంతోమంది దూరప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోలేక చనిపోతున్నారని, అందువల్ల ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రాన్ని సిహెచ్‌సిలో ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ఉదయగిరి నుండి నందవరం వరకు ఉండే రోడ్డు మోకాళ్ల వరకు గోతులు పడిపోయి ప్రయాణానికి పనికిరాకుండా ఎవరైనా వ్యాధిగ్రస్తులు వెళితే మార్గమధ్యంలో చనిపోయే పరిస్థితి ఉంది కాబట్టి ఉదయగిరి నుండి నందవరం వరకు ఉండే రోడ్డును తక్షణం బాగు చేయించి దానిని డబల్ రోడ్డుగా మార్చమని కోరారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఫరిద్దీన్‌బాషా, ఎంపిటిసి కాకు విజయలు కలెక్టర్‌ను కలిసి ఉదయగిరి - బండగానిపల్లి ఘాట్‌రోడ్డును వెంటనే నిర్మించాలన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి


ప్రజాశక్తి-జలదంకి



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జలదంకి మండలంలోని సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రతి గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తూ సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎంతమేరా లబ్ధి చేకూరిందనే విషయాలను ప్రతి ఒక్కరికీ తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి సింగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్క మదన్మోహన్ రెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివలెల్లమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, కృష్ణారెడ్డి, నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి, నన్నూరి ఆరోన్, గుమ్మిడి రమేష్, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, జాజుల మాధవ, జాజుల రమేష్, మిరియం సురేష్, మారుపుడి అనిల్, అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు వితరణ

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్




చేజర్ల మండలం ఏటూరు గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా బుధవారం 10 బెంచీలను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వితరణగా అందజేశారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మర్రిపాడు మండలం భీమవరం వైసిపి నాయకులు, ఏటూరు పంచాయతీ పరిశీలకులు బొర్రా వెంకటేశ్వరరెడ్డి తన సొంత నిధులతో ఎడిఎఫ్ ఆధ్వర్యంలో ఏటూరు పాఠశాలకు బెంచీలను అందజేసినట్లు వివరించారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ప్రతిఒక్కరూ గ్రామాల అభివృద్ధికి ముందుకు వస్తున్నారని, వారందరి సౌజన్యంతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించేందుకు బెంచీలను అందజేసిన వెంకటేశ్వరరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

ముగిసిన కులగణనపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించిన కులగణన సర్వే శిక్షణ కార్యక్రమం బుధవారంతో అన్ని సచివాలయాలకు సబంధించి పూర్తయినట్లుగా ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. నువ్వూరుపాడు, మహిమలూరు, మురుగుళ్ల సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కులగణన అనేది సున్నితమైన సామాజిక అంశాలకు సంబంధించిన సర్వే కాబట్టి సచివాలయ సిబ్బంది, వలంటీర్స్ ఈ అవగాహనతో సర్వే వివరాలను పొందు పరచాలని సూచించారు. కుటుంబ సభ్యులెవరైనా అందుబాటులో లేకుంటే ఒటిపి ద్వారా వారి సమాచారం నమోదు చేయవచ్చని తెలిపారు. సమాచారం సేకరించునప్పుడు ఆయా వ్యక్తులు అందుబాటులో ఉన్న సమయంలో వారి నుండి సమాచారం నమోదు చేయాలని కోరారు. 27వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలని ఎంపిడిఒ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ట్రైనింగ్ మాస్టర్లు షేక్.షఫీ, కార్తీక్ ఆయా సచివాలయాల సిబ్బందికి, వలంటీర్లుకు కులగణన యాప్ గురించి, సర్వే విధి విధానాల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ కులగణన సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. కార్యక్రమంలో సచివాలయం స్పెషల్ ఆఫసర్‌లుగా నియమింపబడిన ఇఒపిఆర్‌డి ఉషారాణి, వెలుగు ఎపిఎం వెంకాయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నయోమి, ఎపిఒ శిరీష, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

స్వల్పకాలిక వరి రకాలను వేసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు



రైతులు స్వల్పకాలిక వరి రకాలను వేసుకోవాలని కోవూరు ఎడిఎ డి.సుజాత సూచించారు. మండలంలోని రామన్నపాలెం కమ్మపాలెంలో నీటి యాజమాన్యంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలాశయంలో నీటి నిలువ తక్కువగా ఉన్న నేపథ్యంలో 14 మండలాలకు మాత్రమే సాగునీరు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతీరైతు నీటిని పొదుపు గా వాడుకోవాలన్న అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జి.జ్యోతి, ఇరిగేషన్ ఎఇ పి.పార్థసారథి, ఎఒ సిహెచ్ఎస్ లక్ష్మి, వైసిపి నాయకుడు కాకి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలుచోట్ల "ఎపికి జగనే ఎందుకు కావాలంటే"



మాట్లాడుతున్న శ్రీనివాసులునాయుడు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని వైసిపి మాజీ కన్వీనర్ గంగవరం శ్రీనివాసులు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్ సచివాలయంలో డిస్‌ప్లే ఏర్పాటు చేసి జగనన్న చేస్తున్న కార్యక్రమాలను, పథకాల రూపంలో లబ్ధిదారులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిన నగదు వివరాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనువాసులు నాయుడు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.21 కోట్లను వివిధ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించారన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో రెండేళ్ల కరోనాతో ప్రపంచం మొత్తం స్థంభించినా ఎక్కడా వెనకడుగు వేయకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపారన్నారు. వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల.మాధవరెడ్డి, సర్పంచ్ రేవూరు సుప్రజ, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాసులు యాదవ్, నాయకులు చిట్టెం.శ్రీనివాసులు, చిలక. మస్తాన్ రెడ్డి, రేవూరు రమణా రెడ్డి, రేవూరు.గోపి, చంద్ర నారాయణస్వామి, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ పొంగూరు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని వడుగుపాడు సచివాలయ పరిధిలో చిన్న గ్రామంలో ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో 18 కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిటినే చదువయ్యాయని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో బుధవారం ఆంధ్రప్రదేశకు జగనే ఎందుకు, జగనన్న మా నమ్మకం కార్యక్రమాలను వారు సుక్షేమ ఫలాల డిస్ప్లేపై బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చే సరికి పగటి వేషగాళ్ళు పచ్చ చొక్కాలు వేసుకునే వస్తున్నారని, వారి మాటలను నమ్మొద్దన్నారు.కార్యక్రమంలో నిరంజన్ బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు, రాధాకష్ణారెడ్డి, దినేష్‌రెడ్డి పార్వతి, నరసింహులురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజల భవిష్యత్తు బాగుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. అందరికీ మంచి చేసే నాయకుడు మరోసారి ముఖ్యమత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని నాగుల వెలటూరు సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసమస్య తీర్చే లక్ష్యంతోనే జగనన్న ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. మనం చేసే ప్రతి కార్యక్రమం ప్రజల అవసరాలు, సమస్యలు తీర్చడానికేనన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్న సురక్ష ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించేందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమమని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పూనూర్ గంగాధర్ రెడ్డి, వైసిపి నాయుకులు రవీంద్ర నాయుడు, తిరుపతి నాయుడు, ఒబయ్య నాయుడు, మురళి యాదవ్, ఓబులాయిపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, మస్తాన్ రెడ్డి, నాగార్జున, గృహ సారథులు, వలంటీర్స్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని గట్టుపల్లి సచివాలయ ఆవరణంలో బుధవారం వై ఎపి నీడ్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ కాకాని స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీకి ఈ నాలుగున్నర సంవత్సరాల వచ్చిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ప్రచార కార్యదర్శి ఇసుక మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కులమతాలకు అతీతంగా జగనన్న పాలన ప్రజారంజకంగా సాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ముఖ్యమంత్రిగా జగనన్న గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి సింగయ్య, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, జలదంకి సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఎంపిటిసి వట్టికల వరకుమారి, సర్పంచులు కృష్ణారెడ్డి, నాయకులు కాకాని మహదేవయ్య, గుమ్మడి రమేష్, కాకాని జనార్ధన్, వట్టికాల మాల్యాద్రి, ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు, బాబుల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, విఆర్ఒ శివప్రసాద్, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - కావలి రూరల్

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు బుధవారం కావలి సిడిపిఒ సౌజన్యకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు, హెల్పర్ల సమస్యలను నాలుగున్నర సంవత్సరాల నుండి పరిష్కరించక పోవడంతో వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఎన్నో సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుకున్నప్పటికీ పరిష్కారం కాకపోవటంతో డిసెంబర్ 8వ తేదీ నుండి సమ్మెకు దిగుతున్నారని తెలిపారు. 2022వ సంవత్సరంలో సుప్రీంకోర్టు అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేటికీ రాష్ట్రంలో అమలు కాలేదన్నారు. 2017లో టిఎ బిల్లుల్లో ఇతర బకాయిలు ఇప్పటికీ ఇవ్వలేదని అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ అంగన్‌వాడీలే పెట్టుబడులు పెట్టే పరిస్థితికి నెట్టబడిందని విమర్శించారు. కొత్తగా గర్భిణులు, బాలింతలకు ఫేస్ యాప్ తీసుకొచ్చిందని దానివల్ల ఫోనులు పని చేయకపోయినా నెట్‌సిగ్నల్ లేకపోయినా అమలు చేయాల్సిందేనని అధికారులు మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషన్ ఎంఎస్‌కె, ఎండిఒ, తహశీల్దారు, ఇంకా రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్‌ల పేరుతో అంగన్‌వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అయినా అంగన్‌వాడీలు వారి బాధ్యతను విధి నిర్వహణ సక్రమంగా చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ పెన్షన్ విధానం అమలు చేయాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ అమలు చేయాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని, అంగన్‌వాడీలు, హెల్పర్లు డ్యూటీలో చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే డిసెంబర్ 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.రఘురావమ్మ, కె.సుభాషిణి, కె.విజయలత సుభాషిణి, సావిత్రితో పాటు అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.



సమ్మెనోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు



పిహెచ్‌సిలో డిఎంహెచ్ఒ తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య బుధవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్యసిబ్బంది హాజరు పట్టి, పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించి, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఆయనవెంట వైద్యాధికారులు డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శాంతి ఉన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఆములూరులో వై ఎపి నీడ్స్ జగన్..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ ప్రత్యూష, ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జి తమిళంపు సురేంద్ర బాబు, మండల వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ సరకమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ప్రతి ఇంటికి, రాష్ట్రానికి సిఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ఇచ్చిన హామీల అమలులో సిఎం జగన్‌మోహన్ రెడ్డి నిబద్ధత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వంచనను ఎండగట్టారు. రాష్ట్రం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. సంక్షేమమే అభివృద్ధి అని సిఎం నిరూపించారన్నారు. సురేంద్ర బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. వ్యవసాయం దండగ అని టిడిపి నిర్లక్ష్యం చేస్తే, అదే వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతును రాజుగా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పోర్టులు, రహదారులతో పారిశ్రామికాభివృద్ధిని పరుగులెత్తిస్తూ ఉపాధి కల్పిస్తున్న ప్రగతిశీలి జగన్మోహన్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. కార్యక్రమంలో ఊడా కిశోర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

టిడిపి ఒత్తిడితోనే విద్యార్థులకు న్యాయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

విద్యార్థుల కోసం టిడిపి పోరాటం చేసిందని ఈ ఫలితమే ప్రభుత్వం దిగివచ్చి పాత పద్ధతి ద్వారానే విద్యా దీవెన, వసతి దీవెన విద్యార్థుల తల్లుల ఖాతాకు జమ చేస్తామని తెలిపారని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత విడత వరకు విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేసేవారన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంవత్సరం మధ్యలో,అది కూడా



మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

తగిన సమయం ఇవ్వకుండా ఈ దఫా విద్యార్థి, తల్లి జాయింట్ అకౌంట్ తెరవాలని, ఆ అకౌంట్‌లు తెరిచిన తరువాత వారి జాయింట్ అకౌంట్ లోనే జమ చేస్తామని,ఈనెల 23 వ తేదీ లోపు తెరవాలని నిబంధనలు పెట్టిందన్నారు. విద్యార్థుల చదువుల పక్కన పెట్టి బ్యాంకుల చుట్టూ తిరిగినా పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని,కొన్ని చోట్ల కళాశాలలో సెమిస్టర్ పరీక్షలు ఉండటంతో విద్యార్థులు ఏమి చేయాలో తెలియక ఆవేదనకు గురయ్యారన్నారు.విద్యా సంవత్సరం మధ్యలో ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తెలుగుదేశం పార్టీ చేసిన డిమాండ్ కు ప్రభుత్వం ఎట్టకేలకు తగ్గిందని,ఈ విడత సాయం పాత పద్ధతిలోనే తల్లుల అకౌంట్లో జమ చేస్తామని చెప్పిందన్నారు.తదుపరి వచ్చే ఫిబ్రవరిలో విడుదల చేసే మొత్తానికి మాత్రం తప్పని సరిగా జాయింట్ అకౌంట్లు ఉండాల్సిందే అని స్పష్టం చేసిందని,వచ్చే ఫిబ్రవరి నెల నాటికి కూడా విద్యా సంవత్సరం పూర్తి కాదు కాబట్టి,ఈ విద్యా సంవత్సరం వరకూ పాత పద్ధతిలోనే తల్లుల అకౌంట్‌లోనే జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం గురించి వచ్చే ప్రభుత్వం చూసుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం వరకూ పాత పద్ధతిలోనే వసతి, విద్యా దీవెన పథకాల ఆర్థిక సహాయాన్ని తల్లుల అకౌంట్లోనే జమ చేయాలన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి విధి శిరీష రాణి

డిసెంబర్ 15లోగా నాట్లు వేసుకోవాలి..!


ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వరి నాట్లు డిసెంబర్ 15వ తేదీలోగా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విధి శిరీష రాణి సూచించారు. బుధవారం మండలంలోని వెంకన్నపాలెం, ఈదూరు, మాచర్లవారిపాలెం, వరకవిపూడి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిరీష రాణి మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీలోగా వరి నాట్లు వేసుకోవాలని తెలిపారు. పిలక దశలో 2 సెంటీమీటర్ల నీరు, పూత దశలో 5 సెంటీమీటర్ల నీరు పెట్టాలని శిరీష సూచించారు. స్వల్పకాలిక రకాలైన ఆర్.ఎం. ఆర్–15048, కె. ఎన్.ఎం 1368, ఎన్.ఎల్.ఆర్ 34440 సాగు చేసుకోవాలని ఆమె తెలిపారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని శిరీష రాణి సూచించారు. రబీ సాగుకు సిద్ధపడుతున్న రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సదస్సులో గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జనంలోకి ఒక్కడే ఒంటరిగా..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నవంబర్ 25 నుండి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేపట్టబోయే జనంలోకి ఒక్కడే ఒంటరిగా అనే వినూత్న కార్యక్రమాన్ని వివరించేందుకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ రాజకీయ కార్యకర్తగా నాయకుడిగా శాసనసభ్యుడిగా నేను నిరంతరం ప్రజల్లో ఉండటం నాకు ఇష్టం అని వారి కష్టాలు తెలుసుకొని నేను అధికారంలో ఉన్న లేకున్నా వారి సమస్యల పరిష్కరించడం కోసం శక్తి వంచన లేకుండా కషి చేయడం నాకు ఇష్టం అన్నారు. శాసనసభ్యుడు అంటే ఎన్నికలవేళ ప్రజల మధ్యకు రావడం కాదని నిరంతరం ప్రజల్లో ఉండాలి అనే ఆకాంక్షతో గత పది సంవత్సరాల నుండి శాసనసభ్యుడిగా అంతకుముందు రాజకీయ కార్యకర్తగా ప్రజల మధ్య ఉండేందుకు నేను చేసిన కార్యక్రమాలు



మీ అందరికీ తెలుసు అన్నారు. ప్రతిపక్షంగా పోరాటాలు అధికారపక్షంగా నియోజకవర్గ అభివద్ధి కోసం కషి చేశానన్నారు. అందులో భాగంగా ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటల 41 నిమిషాలకు ప్రత్యేక నుండి 33 రోజులపాటు లక్ష మందిని వ్యక్తిగతంగా ఒక్కడే ఒంటరిగా కలుసుకొని వారితో మాటామంతి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమం ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావు లేకుండా సాగాలని కోరారు. 23 అర్బన్ డివిజన్లోని ప్రతి వీధికి ప్రతి ఒక్క కార్యకర్తని తోపాటు ప్రభుత్వ కార్యాలయాలు ప్రయివేట్ కార్యాలయాలు వ్యాపార సంస్థలు బడులు, గుడులు తోపాటు అందరిని కలుసుకుంటానన్నారు. అంతేకాకుండా అదే రోజు ఉదయం ఏడు గంటలకు తన సతీమణి సుజిత ఉప్పుటూరు గ్రామం నుండి నా పెద్ద కుమార్తె హైందవి కోడూరుపాడు నుండి నా చిన్న కుమార్తె వైష్ణవి దొంతల నుండి ముగ్గురు వివిధ డివిజన్లో ప్రతి ఇంటికి పోయి ప్రజలను కలుసుకొని వారి సాధక బాధకాలు తెలుసుకొని వారి దీవెనలు తీసుకుంటామన్నారు. నేను చేపట్టే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త వారి శక్తి మేర జయప్రదం చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడు అహ్మద్‌బాషాను ఆదర్శంగా తీసుకోవాలి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులు పాఠశా లకు రాక భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గ్రహించి పరితపించిన ఉపాధ్యాయుని తీరు అభినందనలు అందుకుంటోంది. అందరిని ఆలోచిం పజేసింది. వివరాల్లోకి వెళితే... మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథ మికోన్నత పాఠశాలలో చిన్నారులు ఘోషిల్ 3వ తరగతి, మునిధర్, 4వ తరగతి చదువుతున్నారు. శ్రీకాకుళం ప్రాం తానికి చెందిన వీరి కుటుంబాలు కూలి పనుల కోసం సౌత్ ఆములూరుకు వలస రావడం జరిగింది. ఈ నేపథ్యంలో తల్లి దండ్రులు తమ బిడ్డలు ముని ధర్, గోషిల్‌లను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అయితే కూలి పనులు లేకపో వడంతో పొట్ట కూటి కోసం ఈ రెండు కుటుంబాలు నెల్లూరు నగరంలోని జాకిర్ హుస్సేన్ నగర్‌కు తరలి



విద్యార్థులను స్కూల్‌కు తీసుకెళుతున్న ఉపాధ్యాయుడు బాషా

వెళ్లాయి. ఈ నేప థ్యంలో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో తమ బిడ్డల చదువులు మానిపించాల్సి వచ్చింది. విద్యార్థులు మునిధర్, గోశల్ పాఠశాలకు రావడం లేదని, ఎందుకు రావడం లేదని తెలుసుకొన్న ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా చిన్నారు లు మునిధర్, ఘోషల్ దుస్థితికి తల్లడిల్లిపోయారు. వారి చిరునామా కోసం అహ్మద్ బాషా ఆరాతీశారు. నెల్లూరు నగ రంలోని జాకీర్ హుస్సేన్ నగర్ ఉంటున్నట్లు తెలుసుకొని ఏ మాత్రం ఆలోచించకుండా, ఆలస్యం చేయకుండా వారి ఇళ్లకు వెళ్లి పాఠశాలకు ఎందుకు పంపించడం లేదని తల్లిదండ్రులను అడిగారు. వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో పిల్లలను పాఠశాలకు పంపించే వరకు కదిలేదిలేదని అహ్మద్ బాషా భీష్మించారు. ఛార్జీలు భ రించి బస్సులో పంపించే స్థోమత తమకు లేదని అసలు విష యం చెప్పడంతో అహ్మద్ బాషా వారి దుర్భర స్థితికి చలించి పోయారు. అయితే ప్రతి రోజూ తన బైక్ లో ఇద్దరిని పాఠశాలకు తీసుకెళ్లి, తిరిగి ఇం టి వద్ద దిగబెడతనని తల్లిదం డ్రులకు నచ్చజెప్పారు. దాంతో మునిధర్, గోశల్ తల్లిదండ్రులు తమ బిడ్డలను పాఠశాలకు పంపేదుకు అంగీకరించారు. బి డ్డల విషయంలో తల్లిదండ్రు లు తీసుకొన్న నిర్ణయానికి అహ్మద్ బాషా సంబరపడ్డారు. ఈ మేరకు అహ్మద్ బాషా తల్లి దండ్రులకు ఇచ్చిన మాట మేర కు ప్రతిరోజూ చిన్నారులను బడికి తీసుకెళ్లి తిరిగి వారి ఇంటి కి చేరుస్తున్నారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతగానో పరితపించిన ఉపాధ్యాయులు అహ్మద్ బాషా అందరి అభినందనలు అందుకొంటున్నారు. ఏదేమైనా "ఎందరో ఉపాధ్యాయులు అహ్మద్ బాషాలా ఎందరు" ?

భద్రతా ప్రమాణాలతో కులగణన



మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి 1 నెల్లూరు సిటీ

రాష్ట్రప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో సమాచారం ఇతరులు తెలుసుకోలేనట్టి పటిష్టమైన విధానాల్లో కులగణన ప్రక్రియ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహించాలని సచివాలయాల కార్యదర్శులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కులగణన, ఓటరు ముసాయిదా జాబితా, ఆడుదాం ఆంధ్రా ఇతర అంశాలపై సమీక్షా సమావేశాన్ని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీ నుంచి కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించను న్నామ న్నారు. కులగణన సర్వేలో ప్రజలు తెలిపిన కుల సమాచారాన్ని ఎలాంటి ఆధార పత్రాల ధ్రువీకరణ లేకుండానే నమో దు చేసుకోవాలన్నారు. కొన్ని కులాలకు మన రాష్ట్రంలో గుర్తింపు లేనందున అలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా నమో దు చేయాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాలను సర్వేలో మమేకం చేసి సమగ్రమైన సర్వే వివరాలను సేకరించాలన్నారు. డిసెంబరు 3 వ తేదీ వరకు అన్ని వర్గాల ప్రజలనుంచి కులగణన వివరాలను సేకరించి సమగ్రమైన సమాచారాన్ని అందించాలన్నారు. ఓటరు జాబితా రూపకల్పనకు అవసరమైన తుది ఓటరు ముసాయిదాలో మార్పు చేర్పులకు అవసరమైన అన్ని ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులందరికీ ఓటర్లుగా అవకాశం కల్పించాలన్నారు. పెండింగు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి అర్హులకు ఓటరు జాబితాలో స్థానం కల్పించాలన్నారు.ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించి, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా సచివాలయాల పరిధిలో ప్రచారం కల్పించాలన్నారు.క్రీడల నిర్వహణలో సచివాలయాల కార్యదర్శులు ప్రత్యక్షంగా పాల్గొని, పర్యవేక్షిం చాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని, పెండింగు బకాయిలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా వర్షం..ఛిద్రమైన రోడ్లు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మూడు రోజుల నుంచి విడవకుండా కురుస్తోన్న భారీ వర్షాలకు మండలంలోని పలు లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు నీట మునిగాయి. జోరుగా కురుస్తున్న వర్షాలకు ఇస్కపాలెం నుంచి నరుకూరు వెళ్లే ఆర్ అండ్‌బి రోడ్డుపై మోకాళ్లలోతు నీరు చేరుకుంది. ధీంతో ఆ రోడ్డు ద్వారా తిరిగే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ద్విచక్ర వాహనాల చోదకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నరుకూరు నుంచి కోడూరు వరకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై కూడా వర్షపు నీరు



గుంతలమయంగా రోడ్లు


చేరుకొంది. దాంతో ఏది రోడ్డో ఏదీ గుంతో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ద్విచక్ర వాహనాలకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇక మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దాంతో సంబందిత ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు చేరుకొనేందుకు పలు గ్రామాల్లో మురుగు కాలువల సౌకర్యం లేకపోవడమే కారణం అని ప్రజలు చెబుతు న్నారు. వర్షం నీళ్ల వీధులలో నిలిచి పోతున్నాయి. వర్షం నీటికి తోడుగా ఇళ్లలోని మురు గు నీరు చేరుతుండడంతో గ్రామాలలో దుర్గంధం వెదజల్లు తోంది. ఫలితంగా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ఎక్కడ వ్యాధులు ప్రభులుతాయోనని ప్రజలు ఆం దోళన చెందుతున్నారు. ఈ వ ర్షాలకు సముద్ర తీర ప్రాంతా ల్లో పట్టపగలే చీకట్లు కమ్ము కొంటున్నాయి. మరోవైపు వీస్తున్న చలి గాలులకు మత్యకారులు ఇబ్బందులు పడుతున్నా రు. వద్దులు, బాలింతలు, చిన్నారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వర్షాలకు కూలి పనులకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నిరుపే దలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులు అన్నిఇన్నీ కావు ఏదేమైనా మూడు రోజుల నుంచి దంచి కొడుతున్న భారీ వర్షానికి మండల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.

ఆక్రమణలో పంచాయతీ దొరువు..!

-పట్టించుకోని అధికారులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


మండలంలోని ప్రభుత్వ భూములు, చెరువు పోరంబోకు, రోడ్డు పోరంబోకు, కట్ట పోరంబోకు, భూములకు అనువుగా మారింది. స్థానికంగా పలుకుబడి కలిగిన అక్రమా ర్కులు యథేచ్ఛగా సర్కారు భూములను ఆక్రమించుకుంటున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయాలకు భారీగా గండి పడుతోంది. పంచాయతీ దొరువు ఆక్రమణ గురించి సేకరించిన మేరకు వివరాలు ఇలా వున్నా యి.. ఈదూరు బిట్–2, (మం డపం పంచాయతీ) 1170 సర్వే నంబర్ లో 2.59 ఎకరాల పంచాయతీలో మల్లెలగుంట దొరువు అక్రమణకు గురైంది. ఈ దొరువును ఈదూరు గ్రామానికి చెందిన వట్టి గుంట కోమలమ్మ (హరినాద నాయుడు) దర్జాగా కబ్జా చేసి, అందులో రొయ్యల చెరువులు నిర్మించడం జరిగింది.



అక్రమణకు గురైన ఈ పంచాయతీ దొరువు విలువ సుమారు కోటి రూపాయలు పైగా ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. ప్రతేడాది పంచాయతీకి లీజు వేలం ద్వారా ఆదాయాన్ని తెచ్చిపెట్టె పంచాయతీ దొరువు అక్రమ ణకు గురైతే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తు న్నాయి. ఆక్రమణ జరిగిందని తెలిసినప్పటికీ అధికారులు చ ర్యలు చేపట్టడం లేదు. అందుకు అక్రమార్కుల నుంచి భారీగా ముడుపులు అందుతుండ డమే కారణం అన్న ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న? అక్రమార్కు లపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం అక్రమా ర్కులకు తొత్తుగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉ న్నతధికారులు చొరవ తీసుకొ ని ఆక్రమణకు గురైన పంచా యతీ దొరువుకు విముక్తి కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

దొరువు ఆక్రమణపై విచారిస్తాం: ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి

మండపం పంచాయతీలో దొరువు ఆక్రమణపై విచారిస్తామని ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి తెలిపారు. తమ విచారణలో పంచాయతీ దొరువు అక్రమణ కు గురైనట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్ట పరంగా చర్య లు తీసుకొంటామని నారాయ ణ రెడ్డి స్పష్టం చేశారు.



పరామర్శిస్తున్న ఎంపి బీద మస్తాన్‌రావు

రమణయ్యకు బీద నివాళులు

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిని ఇసుకపల్లిలో తోడేటి రమణయ్య ఉత్తర క్రియలకు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు హాజరై అంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామతీర్థం పర్యాటక కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం సముద్రం తీర ప్రాంతంలో ఎపి పర్యాటక కేంద్రంగా ఏర్పాటవుతోన్న సందర్భంగా ఎపి టూరిజం కమిషనర్ కన్నబాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు అన్ని అనుమతులు పూర్తయ్యాయని, త్వరలోనే దానిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆలూరు మండలం ఇసుకపల్లిలోని బీచ్‌ను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ కొండూరు అనిల్ బాబు, దేవస్థానం ఛైర్మెన్ నాటారు చంద్రయ్య, స్థానికులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు సచివాలయాల్లో ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది తప్పకుండా డ్రెస్‌కోడ్ పాటించాలన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయ సేవలను అందించాలన్నారు. ప్రతిరోజు స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించాలన్నారు. 100శాతం బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. కులగణన సర్వేను బాధ్యతగా సక్రమ ంగా నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆమె ఈ సందర్భంగా తెలియబరిచారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

41వ డివిజన్లో "వైఏపీ నీడ్స్ జగన్"

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 41వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలు మేరకు నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి లి సూచనల మేరకు స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ ల ఆధ్వర్యంలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు అనే అంశాన్ని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు, గడప వద్దకే అభివద్ధి కార్యక్రమాలు, విద్య వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత, అవ్వ తాతలకు పింఛన్ అమలు, సురక్ష, ఆరోగ్య సురక్ష, సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా, వాలంటీర్ వ్యవస్థ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు మన కళ్ళ ఎదుటే ఉన్నాయని అందుకే ఆంధ్రప్రదేశ్ కు జగనే కావాలి అని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులందరూ ప్రజలకు క్షుణంగా వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, సుధాకర్, శివ, కమలాకర్, ఆచారి, ఏలూరు గోపి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఏడుకొండలు, కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, ఏఎంసి డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు, 35వ డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఆలయంలో కుంభాభిషేకం

ప్రజాశక్తి-సంగం

సంగంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శ్రీహరి హరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు వినాయకుని విగ్రహం, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం, మాలికాపురత్తమ్మ విగ్రహం, శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామి వారి గ్రామోత్సవం కనుల విందుగా సాగింది. అయ్యప్ప మాలదారులు గ్రామోత్సవం ముందు భజనలు చేశారు. భక్తులు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న పోలేరమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చివర ఉన్న ఆలయంలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి హుండీలోని నగదును చోరీ చేసి హుండీని సమీపంలోని పొలాల్లో పడవేసి పారిపోయారు. ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు హుండీని గుర్తించి చోరీ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు.

చిన్నపాటి వర్షానికే రోడ్లు బురదమయం

అవస్థల్లో ద్విచక్రవాహనదారులు

ప్రజాశక్తి-కోవూరు

చిన్నపాటి వర్షానికే రోడ్లు ఛిత్రంగా తయారయ్యాయి. దీంతో ద్విచక్రవాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు గుంతలు పూడ్చాలని ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం శూన్యం.ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా ప్రాంతాలవాసులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు

కులగణన సర్వే పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి - కావలి రూరల్

మండల పరిధిలోని 16 పంచాయతీలకు గానూ పెద్ద పట్టపాలెం, చింకుగానిపాలెం, రుద్రకోట, కొత్తపల్లి, అన్నగారి పాలెం(1), పంచాయతీలకు చివరి రోజు మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సెక్రెటరీ, పంచాయతీ కార్యదర్శులు వలంటీర్లు సచివాల సిబ్బందికి కులగణన వ్యక్తిగత సమాచార సేకరణపై ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎంపిడిఒ ఎం వి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం 100 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఈ కులగణన సర్వే అనేది చేయడం జరుగుతుందన్నారు. దాంట్లో గ్రామస్థాయి వలంటీర్ల నుండి అధికారుల వరకు అందరిని ఇన్వాల్వ్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పక్కాగా కులగణన సర్వే పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ వారు ప్రతిరోజూ వలంటీర్లను మానిటరింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. నవంబర్ 27 నుండి వారం రోజులపాటు జరిగే కులగణన వ్యక్తిగత సమాచార సేకరణకు 27వ తేదీ నుండి వలంటీర్ల యాప్ ఓపెన్ అవుతుందని ప్రతి వలంటీర్ ప్రతి ఇంటికి వెళ్లి కులగణన సమాచార సేకరణ సర్వే పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ఈ సర్వేలో ప్రజలు తెలిపిన వివరాలకు ఆధారాలు అడగకూడదని వారు చెప్పిన సమాచారం మాత్రమే సేకరించాలన్నారు. కులగణన వ్యక్తిగత సమాచార సేకరణ డిసెంబర్ 3వ తేదీ లోపు మొత్తం కంప్లీట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎం గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ సుధామయి, ఎపిఎం కాంతారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కష్టకాలంలో నిలిచే వ్యక్తి నల్లపరెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కరోనా కష్టకాలంలో, పెన్నా వరదల సమయంలో ప్రజలకు అండగా ధైర్యంగా నిలిచిన ఒకేఒక నాయకుడు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి అని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని పున్నూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తమ నాయకుడు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కరోనా కష్టకాలంలో ఎంతోమంది పేదప్రజలకు నిత్యావసర వస్తువులతోపాటు అనేకమందికి ఆర్థికసాయం చేసిన ఒకే ఒకే వ్యక్తి ఎంఎల్ఎ ప్రసన్న అని కొనియాడారు. అదేవిధంగా గత సంవత్సరం వచ్చిన పెన్నావరదల సమయంలో నిరాశ్రయులైన ఎన్నో కుటుంబాలకు భోజనాలు, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించిన ఘనత ప్రసన్నకుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీ సమయంలో కరోనా వ్యాప్తి చెందిందనడం టిడిపి నాయకులకు సరికాదన్నారు. నల్లపరెడ్డి శ్రీనివాసురెడ్డి సేవా ట్రస్ట్‌తో అనేక కుటుంబాలకు జీవనోపాధి కల్పించారన్నారు. వరదల సమయంలో ప్రతిఒక్కరికి కూడా ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారని తెలిపారు. గంగపట్నంకు సంబంధించి ఇద్దరి ప్రాణాలను తమ నాయకులు కాపాడారన్నారు. కరోనా కష్టకాలలో పేద ప్రజలను కన్నెత్తి చూసిన పాపాన టిడిపి నాయకులు పోలేదన్నారు. వరదలు వచ్చిన నెలకు ప్రజల వద్దకు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే రాజకీయాలు టిడిపి నాయకుల వలె తాము చేయమని తెలిపారు. ఇకనైనా చిత్తశుద్ధి ఉంటే ప్రజలకి మీరేం చేస్తారని తెలిపి ఎన్నికలకు వెళ్లాలని హితవు పలికారు. నారా చంద్రబాబు నాయుడు వరదలలో నష్టపోయిన గిరిజన కుటుంబాలకు రూ.5వేల నగదు సాయం అందిస్తే ఆ నగదును కూడా టిడిపి పార్టీ వారికే బదిలీ చేసిన ఘనత టిడిపి నాయకులకు చెల్లుతుందన్నారు. ప్రజలు టిడిపి నాయకులను నమ్మే పరిస్థితులు లేరని 2024 ఎన్నికల్లో వైసిపికే పట్టం కడతారని, కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికే కోవూరు ప్రజలు బ్రహ్మరథం పడతారని జోస్యం పలికారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బివి రమణయ్య, పున్నూరు ఎంపిటిసి బాలబొమ్మ కరుణాకర్, గొల్లపల్లి అవినాష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి విడవలూరు

మండలంలోని రైతులు తక్కువ కాల పరిమితి గల వరి పంటలను సాగు చేయాలని మం డల వ్యవసాయ అధికారి పి.వెంకట కష్ణయ్య రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని రామతీర్థం రామచంద్రపురం గ్రామాల్లోని రైతులకు తక్కువ కాల పరిమితుల వచ్చే రకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్ లోని పంటకు తక్కువ నీరు ఉన్నందున స్వల్పకాలిక రకాలైన ఆర్ఎన్ఆర్–15048, కే ఎన్ ఎం –1638, ఎం టీ యు –1010, ఎన్ ఎల్ ఆర్ –34449 వరిరకాలను సాగుచేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, గ్రామరైతులు, తదితరులు పాల్గొన్నారు.